ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.06.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ రైల్ వంతెనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభిస్తారు.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వక్ఫ్ సవరణ బిల్లు 2025 కు ఆమోదం తెలిపారు.
3. ఒక దేశం- ఒక ఎన్నిక' విధానాన్ని అమలు చేస్తే భారత్ 1.5 శాతం వృద్ధిని సాధిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ పై రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించింది.

---------------------------

**PM - PAMBAN INAUGURATION**

తమిళనాడులోని రామేశ్వరంలో నూతనంగా నిర్మించిన పంబన్ రైల్ వంతెనను ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. రామేశ్వరాన్ని ప్రధాన భూభాగాన్ని అనుసంధానం చేస్తూ రెండు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రైలు బ్రిడ్జి దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ సముద్ర వంతెనగా నిలిచింది. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం శ్రీలంక నుండి భారత్ కు రానున్నారు. కాగా ఈ మేరకు రామేశ్వరంలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, డాక్టర్ ఎల్ మురుగన్ సమక్షంలో అన్ని సన్నాహాక ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ

రైలు వంతెన 550 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. ఈవంతెన రామాయణంలో లోతైన సంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ వంతెనను స్టెయిన్ లెస్ స్టీల్ రెయిన్ ఫోర్స్ మెంట్, హైగ్రీడ్ ప్రోటెక్టివ్ పెయింట్ పూర్తిగా వెల్డింగ్ చేసిన జాయింట్లతో నిర్మించారు. భవిష్యత్తు డిమాండ్లకు అనుగుణంగా డ్యూయల్ రైల్ ట్రాక్లు కూడా నిర్మించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి 8 వేల 300 కోట్ల రూపాయల విలువైన రైలు రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేస్తారు. రామేశ్వరం తంబారం ఎక్స్ప్రెస్ ను కూడా మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రధానమంత్రి రామేశ్వరం ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కాగా రామేశ్వరానికి వచ్చే దేశీయ పర్యాటకుల సంఖ్య ప్రతి సంవత్సరం కోట్లకు పైగా ఉంటుందని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు.

**NSD**

-----------------------------------

**PM - ANURADHAPURA VISIT**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీలంకలోని అనురాధపురలో భారత సాయంతో నిర్మించిన కీలక రైల్వే ప్రాజెక్టులను శ్రీలంక అధ్యక్షుడు అనురాకుమర దిసనాయకేతో కలిసి ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు ద్వీప ప్రాంత ఉత్తరభాగం నుండి శ్రీలంక రాజధాని కొలంబోకు అనుసంధానం చేస్తూ సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకు చిహ్నంగా  శ్రీలంక దేశ అత్యున్నత పౌర

పురస్కారాల్లో ఒకటైన మిత్ర విభూషణంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీనీ ఆ దేశ అధ్యక్షుడు అధ్యక్షుడు అనురాకుమర దిసనాయకే సత్కారించారు.

**NSD**

----------------------------------

**MORN. PREZ - WAQF BILL**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము వక్ఫ్ సవరణ బిల్లు 2025 కు ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గురువారం లోక్‌సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు , వ్యతిరేకంగా 232 మంది ఓటు వేశారు.  గత శుక్రవారం రాజ్యసభలో ఈ బిల్లు కు అనుకూలంగా 128 మంది సభ్యులు, వ్యతిరేకంగా 95 మంది  ఓటు వేయడంతో వక్ఫ్ సవరణ బిల్లు 25 ఆమోదం పొందింది. ముస్లిం వక్ఫ్ బిల్లు 2025 కు కూడా రాష్ట్రపతి ఆమోదం తెలిపారు.

**NSD**

----------------------------------

**PREZ-RAM NAVAMI**

దేశవ్యాప్తంగా ఈరోజు శ్రీరామనవమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నారు. శ్రీమహావిష్ణువు ఏడవ అవతారమైన శ్రీరాముని జన్మదినోత్సవాన్ని చైత్రమాసంలో తొమ్మిదవ రోజు శ్రీరామ నవమి జరుపుకుంటారు. ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ శ్రీరాముని  జన్మదినోత్సవాన్ని గుర్తుకు చేస్తూ....శ్రీరాముని జీవిత ప్రయాణంలో సత్యం, ధర్మం నీతి మార్గాన్ని అనుసరించే స్పూర్తిని అందరికీ ఇస్తుందని రాష్ట్రపతి ముర్మ్ము తన సందేశంలో

పేర్కొన్నారు. ఈ పర్వదినం అంకితభావం, నిబద్ధత తో మానవాళికి సేవ చేయాలనీ సందేశాన్ని ఇస్తుందని రాష్ట్రపతి అన్నారు. శ్రీరామనవమి పర్వదినం ప్రతి ఒక్కరిలో త్యాగం, నిస్వార్ధ ప్రేమ అనే సుగుణాలకు ప్రేరణ అందిస్తుందని ముర్ము తెలిపారు.

**NSD**

-----------------------------------

**AYODHYA - RAM NAVAMI**

శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యకు ప్రపంచ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రామ్ నగరి అయిన అయోధ్య శ్రీరాముని జన్మదినోత్సవాన్ని నిర్వహించేందుకు ముస్తాబైంది. రామ్ లల్లాకు పూజలు చేసేందుకు దేశం, ప్రపంచ నలుమూలల నుండి భక్తులు అయోధ్యకు చేరుకుంటున్నారు. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని ప్రత్యేక పూలతో అలంకరించారు. ఈరోజు రామనవమి సందర్భంగా రాములల్లాకు 56 రకాల ప్రసాదలను సమర్పిస్తామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. ఈ మధ్యాహ్నం 12 గంటలకు రాములల్లా నుదుటిపై ప్రత్యేక సూర్య తిలకాన్ని నిపుణుల బృందం వెయ్యనుంది దాదాపు నాలుగు నిమిషాల పాటు ఈ తిలకం ఉంటుంది. ఈ చారిత్రాత్మ ఘట్టాన్ని వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రసార విభాగాల్లో దీని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. డ్రోన్ల ద్వారా సరయు నది జలాలను భక్తులపై చల్లుతారు. అయోధ్యలో ఈ సాయంత్రం దీపోత్సవం కూడా నిర్వహిస్తారు.

**NSD**

-----------------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------

**SITHARAMAN - CHENNAI**

ఒకే దేశం, ఒక ఎన్నిక' విధానాన్ని అమలు చేస్తే భరత్ 1.5 శాతం వృద్ధిని సాధిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. నిన్న చెన్నైలో జరిగిన ఒక సెమినార్‌లో సీతారామన్ మాట్లాడుతూ... ఒకే దేశం ఓకే ఎన్నిక విధానం ద్వారా దేశ జిడిపి కూడా 4.5 లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుందని వివరించారు. 2019 లోకసభ ఎన్నికలకు అంచనా వేసిన వ్యయం లక్ష కోట్ల రూపాయలు అని, అయితే ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల 12 వేల కోట్ల రూపాయలు ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధానం ద్వారా పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని చెప్పారు.

**NSD**

-----------------------------------

**PREZ- PORTUGAL VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి ఈ నెల 10వ తేదీ వరకు పోర్చుగల్, స్లోవేకియా దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసాతో సమావేశమై ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. పోర్చుగల్ ప్రధాన మంత్రి లూయిస్ మోంటెనెగ్రో, జాతీయ అసెంబ్లీ

అధ్యక్షుడు జోస్ పెడ్రో అగ్యుయర్-బ్రాంకో తో కూడా రాష్ట్రపతి ముర్ము సమావేశం అవుతారు. స్లోవేకియాలో Slovokia అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రి, ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు.

భారత్, పోర్చుగల్ దౌత్య సంబంధాల పునఃస్థాపనకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పోర్చుగల్ పర్యటన చేపట్టనున్నారు. కాగా భారత్ పోర్చుగల్ మధ్య ఎన్నో సంవత్సరాలుగా చారిత్రాత్మక స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి. భారత్ పోర్చుగల్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటన దోహదపడుతుంది.

**NSD**

-----------------------------------

**AMIT SHAH-J&K VISIT**

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ లో భద్రత పరిస్థితిని సమీక్షించేందుకు ఈరోజు జమ్ము కాశ్మీర్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా భద్రత బలగాలతో అమిత్ సంభాషిస్తారు. తన మూడు రోజుల పర్యటనలో భాగంగా అమిత్ షా జమ్ములోని బిజెపి ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారు. యూనిఫైడ్ హెడ్ క్వార్టర్స్, శ్రీ అమర్నాథ్ యాత్ర వార్షిక తీర్థయాత్రకు సంబంధించిన రెండు కీలకమైన భద్రత సమీక్ష సమావేశాలకు అమిత్ షా అధ్యక్షత వహిస్తారు. తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు, సరిహద్దు చొరబాట్ల ప్రయత్నాలు, జమ్మూ కాశ్మీర్ లో భద్రతా పరిస్థితులపై ఈ సమావేశాలు దృష్టిసారించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా జమ్ము కాశ్మీర్ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే కోట్ల రూపాయల విలువచేసే ప్రాజెక్టులకు అమిత్ షా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

**NSD**

----------------------------------

**US- TARIFFS**

అనేక దేశాల దిగుమతులపై అమెరికా నిన్నటి నుండి 10 శాతం సుంకాన్ని వసూలు చేయడం ప్రారంభించింది. అమెరికా ఓడరేవులు, విమానాశ్రయాలు కస్టమ్స్ గిడ్డంగులలో బేస్‌లైన్ సుంకం అమలులోకి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకంతో ఈ సుంకాల విధింపు అమల్లోకి వచ్చింది. కాగా ఈ నిర్ణయం పట్ల అమెరికా మిత్రదేశాలు,ఇతర దేశాల నుండి అమెరికా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోంది.అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే ఆటోలు, ఉక్కు అల్యూమినియంపై సుంకాలను విధించారు, కెనడా , మెక్సికో నుండి వచ్చే కొన్ని వస్తువులపై 25 శాతం సుంకాలు విధించారు. ఆటో విడిభాగాలపై సుంకాలు వచ్చే నెల నాటికి అమలులోకి రానున్నాయి. కలప, ఔషధాలు, రాగి మైక్రోచిప్‌లపై మరిన్ని సుంకాలు విధించే అవకాశం ఉంది.

**NSD**

----------------------------------

**MORN. IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ పై 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. రాజస్థాన్ తరఫున యశస్వి జైస్వాల్ 45 బంతుల్లో 67 పరుగులు చేశారు. పంజాబ్ తరఫున లాకీ ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టారు. కాగా లక్ష్యాన్ని

ఛేదించే క్రమంలో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ తొమ్మిది వికెట్లు నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్ లో  ఆర్చర్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. అంతకుముందు చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం స్టేడియంలో జరిగిన మరో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ను 25 పరుగుల తేడాతో ఓడించింది.

ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభం అవుతుంది.

**NSD**

----------------------------------

**IMD HEATWAVE**

రానున్న మూడు రోజుల్లో గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో  వేసవి వేడి నెలకొంటుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ పంజాబ్ ,హర్యానా,పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వేసవి వేడి నెలకొంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

----------------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**VISHNU MP-II**

**06.04.2025**

**MORN. PREZ - WAQF BILL**

President Droupadi Murmu has given her assent to the Waqf (Amendment) Bill, 2025, which was passed by Parliament this week. After the Presidential assent, it has become a law.

The Legislation was passed in the Lok Sabha on Thursday, with 288 members supporting it and 232 against it. While the Rajya Sabha passed the Bill on Friday with 128 members voting in favour and 95 opposing it.

The President also gave assent to the Mussalman Wakf (Repeal) Bill, 2025.

**<><><> CB/ANPAM MISHRA/0457 HRS**

**VISHNU::JAIRAJ MP-I**

**06.04.2025**

**AYODHYA - RAM NAVAMI**

In Ayodhya, devotees from all corners of the world have come to celebrate the birth anniversary of Lord Shri Ram. Special arrangements have been made by the Shri Ram Janmbhoomi Teerth Kshetra to ensure a seamless experience for devotees arriving for Ram Navami. We have a report….

**V/C- OM AWASTHI**

***Ramnagari Ayodhya is all set for celebrating the birth anniversary of Lord Ram. Devotees from all over the country and the world are reaching Ayodhya to offer prayers to Ramlala on this special occasion. The Shri Ram Janmabhoomi temple has been decorated with special flowers. General Secretary of Shri Ram Janmabhoomi Teerth Kshetra Trust, Champat Rai, informed that Ramlala will be offered 56 bhog on Ram Navami. A special Surya Tilak will be applied on Ramlala's forehead at 12:00 noon; it will last for about 4 minutes. This historic moment will be carried out by a team of experts, and it will be broadcast live across the world. This time, water from the Saryu River will be sprinkled on the devotees through drone, while Deepotsav will also be organized in the evening. To protect the devotees from the heat, temporary camps have been set up on Rampath, and drinking water has been arranged at 243 places. In view of the huge crowd of devotees, the administration has made strict security***

***<u>arrangements. For the convenience of common devotees, all special passes for Ram Mandir have been canceled from 9:00 am to 12:00 noon.Om Awasthi, Akashvani News, Lucknow.</u>***

**<><><> OM AWASTHI/LUCKNOW/MAIL/0602 HRS.**

**VISHNU MP-I**

**06.04.2025**

**RAM NAVAMI**

Ram Navami is being celebrated with religious fervor and enthusiasm in different parts of country today. The festival marks the birth of Lord Rama, the seventh incarnation of Lord Vishnu. Ram Navami is celebrated on the ninth day of the Chaitra month. Prior to Ram Navami, Hindus observe a fast for nine days (Navratri) leading up to the festival.

President Droupadi Murmu extended her greetings to the people on the eve of Ram Navami. In her message, the President highlighted that this festival marks the birth anniversary of Lord Ram. President Murmu emphasized that the epic life journey of Lord Ram serves as an inspiration for all to follow the path of truth, dharma, and ethics. The President further noted that the festival conveys a message of serving humanity with dedication and commitment. President Murmu also noted that this occasion encourages people to adopt values of sacrifice, selfless love, and commitment to one's word.

**<><><> CB/0555 HRS**

**GAURAV::RZ EP-I**

**05.04.2025**

**AMIT SHAH-J&K VISIT**

Home Minister Amit Shah is scheduled to visit Jammu and Kashmir tomorrow to review security situation of the region and interact with security personnel. Akashvani Jammu Correspondent reports that all the arrangements for his visit are in place. During his 3-day visit, Mr. Shah will be meeting BJP MLAs in Jammu besides chairing two crucial separate security review meetings of Unified Headquarters and annual pilgrimage of Shri Amarnath Yatra. Discussions are expected to focus on counter-terrorism operations, cross-border infiltration attempts and the overall security landscape in J&K. Meanwhile, he will also virtually inaugurate and lay the foundation stone for several multi-crore projects from Srinagar, aimed at benefiting the people of J&K.

**N. GULSHAN RAINA/ JAMMU/ MAIL/ 2108 HRS.**

**BAIG:AK NP-II**
**05.04.2025**

**US- TARIFFS**

US began collecting a 10 per cent tariff on imports from many countries on Saturday. The baseline tariff took effect at US seaports, airports, and customs warehouses

This tariff, announced after President Donald Trump signed an executive order earlier in the week, has sparked backlash from both US allies and other nations.

On Wednesday, the US will impose much higher reciprocal tariffs on countries with the largest trade imbalances. President Trump has already placed tariffs on autos, steel, and aluminum, with 25 per cent duties on certain goods from Canada and Mexico. Tariffs on auto parts are set to take effect by next month, and further tariffs on lumber, pharmaceuticals, copper, and microchips have been threatened.

President Trump has called the market volatility an economic revolution that the US will win.

**<>BAIG/ CNN/BBC/REUTERS/0246 HRS**

**VISHNU MP-II**
**06.04.2025**
**MORN. IPL CRICKET**

In IPL T20 Cricket, Rajasthan Royals defeated Punjab Kings by 50 runs at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in Chandigarh last night. Put in to bat first, Rajasthan posted a total of 205 for 4 in their stipulated 20 overs. Yashasvi Jaiswal was the top scorer for Rajasthan, contributing 67 runs off 45 balls. For Punjab, Lockie Ferguson claimed two wickets.

In response, Punjab Kings managed to score only 155 runs, with the loss of nine wickets. Punjab's batting line-up struggled against Rajasthan pacer Jofra Archer, who took three wickets for just 25 runs in 4 overs. Nehal Wadhera fought valiantly for Punjab, scoring 62 runs, but it was not enough to make an impact. Archer was adjudged the Player of the Match.

In another match earlier yesterday, Delhi Capitals defeated Chennai

Super Kings by 25 runs at the M. A. Chidambaram Stadium in Chennai. Chasing the target of 184 runs, Chennai Super Kings managed to score 158 for 5 in their allotted 20 overs. Earlier, opting to bat first, Delhi Capitals posted 183 for 6 in 20 overs.

In today's fixture, Sunrisers Hyderabad will face Gujarat Titans in Hyderabad this evening. The match is scheduled to begin at 7:30 PM. Gujarat, with two wins from three matches, stands third in the points table, while Hyderabad, with just one win from four matches, lies at the bottom of the table.

**<><><> NET/CB/0453 HRS.**

**VISHNU MP-I**
**06.04.2025**
**SITHARAMAN - CHENNAI**

Union Finance Minister Nirmala Sitharaman has said that India will witness a 1.5 percent rise in growth if the 'One Nation, One Election' system is implemented. Speaking at a seminar in Chennai yesterday, she explained that the country's GDP will also soar by 4.5 lakh crore rupees. She noted that the estimated expenditure for the 2019 Lok Sabha elections was one lakh crore rupees, and that holding simultaneous elections could save 12 thousand crore rupees. She also emphasized that such elections will result in an increased polling percentage.

Though it might not be implemented immediately, the Finance Minister added that all the parties which are opposing the elections should understand that President Droupadi Murmu will initiate the process for simultaneous polls only after 2029.

**<><><> CB/Joy/Chennai/0431 HRS**

**VISHNU MP-I**
**06.04.2025**
**PREZ- PORTUGAL VISIT (CURTAIN RAISER)**

President of India, Droupadi Murmu, will embark on State Visits to Portugal and Slovakia from tomorrow until the 10th of this month. During her visit to Portugal, President Murmu will meet and hold delegation-level talks with her counterpart, President Marcelo Rebelo de Sousa. She will also meet Portugal's Prime Minister, Luis Montenegro, and the President of the National Assembly, Jose Pedro Aguiar-Branco.

In Slovakia, President Murmu will hold bilateral meetings with Slovak

President Peter Pellegrini and Prime Minister Robert Fico. More from our correspondent...

(**V/C- POOJA P VARDHAN )**

***President Draupadi Murmu's visit to Portugal is taking place after a gap of 27 years, and comes as India and Portugal are celebrating 50 years of re-establishment of diplomatic relations. India and Portugal share historic and friendly bilateral ties which have evolved over the years into a modern and dynamic partnership. The visit will provide further impetus to India's growing relations with Portugal. President Droupadi Murmu will also visit Slovakia. This will be the first visit by the President of India to Slovakia in 29 years. The State Visit by President will provide an opportunity to further strengthen and broaden bilateral relations of India with Portugal and Slovakia and will also strengthen India and EU relationship. Pooja P. Vardhan, Akashwani News, Delhi.***

**<><><> CB/Pooja P. Vardhan/MP/MAIL/0428 HRS**

**VISHNU MP-I**

**06.04.2025**

**PM - PAMBAN INAUGURATION**

Prime Minister Narendra Modi will inaugurate the new Pamban Rail Bridge in Tamil Nadu today, connecting Rameswaram to the mainland, on the auspicious occasion of Ram Navami. The rail bridge which is an architectural marvel will be the Country's first vertical lift sea bridge extending to two kilometres. The Prime Minister will arrive from the neighboring island nation of Sri Lanka at noon today. A report from our Correspondent...

**(V/C - JOY)**

***All preparations are in full swing with two Union Ministers Ashwini Vaishnaw and Dr. L. Murugan at the Rameswaram site since yesterday. Colourful lights illuminated the significant Bridge, an engineering marvel. The bridge built at a cost of 550 Crore rupees carries a deep cultural significance to the Ramayana and links Rameswaram to the mainland. The bridge is constructed with stainless steel reinforcement, high grade protective paint and fully welded joints. It is designed for dual rail tracks to accommodate future demands, and a special coating to protect***

***against corrosion. Prime minister will also lay the foundation stone and dedicate 8300 Crore rupees worth rail and road projects during the occasion. He will also flag off the Rameswaram Tambaram Express. The Prime minister will also visit the Rameswaram Temple to pay obeisance on the special day. It is to be noted that the old Bridge which was constructed in 1914 was the only link between Rameswaram and the mainland and served as a cultural icon for over 100 years and was closed for traffic in 2022. The number of domestic tourist arrivals to Rameswaram is over 20 Crore every year. Joy, Akashwani News, Chennai.***

**<><><> CB/Joy/Chennai/MAIL/0425 HRS**

**GAURAV EP-I 05.04.2025**

**PREZ-RAM NAVAMI**

President Droupadi Murmu extended her greetings to the people on the eve of Ram Navami. In her message, the President highlighted that this festival marks the birth anniversary of Lord Ram. President Murmu emphasized that the epic life journey of Lord Ram serves as an inspiration for all to follow the path of truth, dharma, and ethics. The President further noted that the festival conveys a message of serving humanity with dedication and commitment. President Murmu also noted that this occasion encourages people to adopt values of sacrifice, selfless love, and commitment to one's word.

**SAKLEN/1933 HRS**

**VISHNU MP-I 06.04.2025**

**PM - SL VISIT - RAILWAY PROJECTS**

Prime Minister Narendra Modi and Sri Lankan President Anura Kumara Dissanayake are going to unveil important railway projects in Anuradhapura, Sri Lanka today. A special report from our Correspondent...

**(V/C - ALOK RANJAN)**

***PM Modi’s state visit to Sri Lanka marks a historic milestone in connectivity to the island and within it. As announced in his speech, PM Modi, and Sri Lanka President Anura Kumara Dissanayake will inaugurate the much-anticipated 'Maho-Omanthai' railway line in Anuradhapura.***

**(PM-- Byte)**

***<u>This railway line, developed with Indian assistance of 91.27 million dollars will connect northern part of the island nation with the capital Colombo. It promises to enhance regional connectivity and boost economic growth.</u>***

**(Harimohan Gupta, CEO & MD, IRCON-- byte on Railway Line)**

***<u>In addition, the foundation stone for the advanced signalling system on the 'Maho-Anuradhapura' section, developed with 14.9 million US dollar Indian grant will be laid, paving the way for safer and more efficient railway operations. ALOK RANJAN RAI, AKASHVANI NEWS, ANURADHAPURA.</u>***

**<><><> ALOK RAI /COLOMBO/MAIL/0352 HRS**

**VISHNU::JAIRAJ MP-I**

**06.04.2025**

**PM - ANURADHAPURA VISIT**

Prime Minister Narendra Modi will travel to Anuradhapura today where he and Sri Lanka President Anura Kumara Dissanayake will Jointly inaugurate India backed railway projects. The projects are crucial to connectivity within Sri Lanka providing safe, quick and comfortable journey from Northern part of the island to capital Colombo. He will also seek blessings at the Jaya Sri Maha Bodhi temple in whose precincts is a tree which was brought to Sri Lanka as a sapling by Sanghamitta Theri.

Earlier yesterday, Prime Minister Modi and President dissanayake held wide ranging talks reinforcing the strong bilateral ties between the two nations. Prime Minister Modi was conferred the Mitra Vibhushan award one of Sri Lanka's highest civilian honors, symbolizing the enduring friendship between the two countries. Yesterday's event featured signing and exchange of MoUs in several sectors after which the two leaders jointly unveiled crucial India backed projects. This is Prime Minister will conclude his three day visit of Sri Lanka later today as he proceeds to Mandapam.

**<><><> AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0554 HRS.**

**GAURAV EP I**

**5.4.25**

**IMD HEATWAVE**

India Meteorological Department has forecast heatwave to severe heat over Gujarat and Rajasthan during from today till Wednesday and heat wave over Madhya Pradesh during 7th to 9th April. The Met department has also predicted heatwave over South Punjab, Haryana and adjoining west Uttar Pradesh on 7th and 8th April. Today, maximum temperatures are above normal by 3 to 5 degrees Celsius over parts of Gujarat, North Punjab, North Haryana, Chandigarh, Jammu, Kashmir, Ladakh, Himachal Pradesh, West Uttarakhand, North Bihar, Sub Himalyan West Bengal, Sikkim, and west Assam. Maximum temperatures are above normal by one to 3 degrees over remaining parts of northwest and adjoining central India, south Bihar, Jharkhand, coastal Odisha, north coastal Andhra Pradesh, Gangetic West Bengal, Arunachal Pradesh, remaining Assam, and Meghalaya. Meanwhile, the weatherman has predicted a fresh spell of rainfall along with thunderstorm and lightning is likely over East India during 7th to 9th April. Isolated to scattered light and moderate rainfall accompanied with thunderstorm, lightning and gusty winds is likely over Kerala and Mahe, Karnataka, Andhra Pradesh, and Tamil Nadu today and tomorrow.

**<><>Suparna/2005 hrs**